ప్రాణంకన్నా మిన్నగా ప్రేమించిన ప్రేయసి అతనికి ఎందుకు దక్కలేదు?

# ఓటమి

బెజ్జారపు వినోద్ కుమార్ కథ

ప్రేమ... రెండు ఆత్మలూ పరస్పరం స్పృశించుకుని తమ అస్తిత్వాన్ని నశింప జేసుకుని సృజించే మహాద్భుత సృష్టి.

ప్రేమ...

రెండు ఆత్మల సంగమంలోంచి ఆవిర్భవించే నిరాకార దైవత్వం...

ప్రియతమా... అపురూపమైన మానవ జన్మలో క్షణకాలంపాటు నీ సాహచర్యంలో గడిపే అవకాశం లభిస్తే చాలు... మనసు గదిలో అగరు పొగలా ఆవరించే ఏకాంతంలో ... శీతల రాతిరి వెన్నెల పూలలాంటి నీ పవిత్ర స్మృతుల తోడుగా మరో జన్మకోసం ఎదురుచూస్తూ వుంటాను.

ఆ ఒక్క క్షణం కోసం ఎన్ని జన్మలయినా ఎత్తుతాను...

◇ ◆ ◇

## డిసెంబర్ 11, 1992

అకాలవర్షం తగ్గిపోయినా వర్షం తుంపరగా పడుతూనే వుంది. వర్షపు చినుకుల్లోంచి వీధి దీపాల వెలుగు మసగ్గా కనిపిస్తోంది. నిర్మానుష్యంగా ఉన్న రోడ్డుపై నడుస్తున్న నా నీడ పొడుగ్గా పరుచుకుని అంతలోనే కుంచించుకుని వెనక్కి వెళ్లిపోతోంది... అది వెళ్లగానే మరో నీడ... అచ్చు నా భవిష్యత్తును గురించిన ప్రశ్నల్లాగే...

నా ఆలోచనకు నవ్వొచ్చింది. నేను ఆలోచించడం మొదలెట్టింది, జీవితాన్ని పరిశీలించడం మొదలెట్టింది... యవనిక నా జీవితంలోకి ప్రవేశించాకే. నేనేమిటో నాకు తెలిపి, తెలుసుకునేలోగానే 'నేను'ను తనలో ఐక్యం చేసుకున్న యవనిక.

కర్ఫ్యూ కారణంగా యవనికను చూడక




ఐదురోజులవుతోంది. ఆ ఐదురోజులే ఐదు సంవత్సరాలైనట్లుగా యవనిక మొహం ఎప్పుడో స్వప్నంలో చూసినట్లుగా అనిపించసాగింది. ఆమె ఇంటికి వెళదామా అంటే వాళ్ల అమ్మానాన్నలు ఏమనుకుంటారోనని భయం... అయినప్పటికీ ఇప్పటివరకూ ఓర్చుకోగలిగినా ఇంక వుండలేకపోయాను... పొత్తిళ్లలో శిశువు తల్లిని వదిలి ఎంతకాలముంటుంది?

ఆలోచనల్లోంచి బయటకొచ్చి చూశాను. రోడ్లన్నీ నిర్మానుష్యంగా ఉన్నాయి. ఊళ్లో కర్ఫ్యూ మధ్యాహ్నమే ఎత్తేశారు. అయినా జనాలు ఇంకా భయాందోళనలనుంచి కోలుకోలేదు. పోలీసు గస్తీ బాగా వుంది.

దూరంగా సందు మలుపులో పోలీసుల తాత్కాలిక ప్రెంచెప్... వాళ్లు నన్ను గమనించేలోగానే ఈవైపు సందులోకి ప్రవేశించాను.

క్రితం వానకి పవర్ పోయిందేమో చీకటిగా వుంది. అంతా...

వెళ్లి ఇంటిముందర నిలబడ్డానుగానీ తలుపు తట్టడానికి ధైర్యం చాలలేదు.

నిశ్శబ్దంగా వెనుదిరిగాను.

సన్నని వెలుగురేఖ నన్ను నిలువెల్లా స్పృశించింది.

వెనుదిరిగిచూస్తే...

గుమ్మంలో యవనిక... విచ్చుకున్న మందారంలా... సన్నజాజి పరిమళంలా...

ఆమె పాపిడిమీదుగా జారిన వెలుగుకిరణం నా హృదయాన్ని తాకి తేజోవంతం చేసింది.

లోపలికి అడుగుపెట్టాను. అంతసేపూ ఆమె నిశ్వాసంలో పునీతమైన గది అమ్మఒడిలా వెచ్చగా వుంది.

ఆకాశం అవనిపైన వాలినట్లుగా ఆమె చూపులు నా కనుపాపల్ని తాకాయి... మౌనం మా మధ్యన దుబాసీ అయింది.

'ఈ వర్షంలో వెచ్చని టీ తాగితే బావుండు' మనసులో అనుకున్నాను.

ఆమె లోపలికెళ్లి రెణ్ణిమిషాల తరువాత రెండు వేడివేడి కప్పులతో ప్రత్యక్షమయ్యింది.

ఆశ్చర్యపోయాను... ఇలా ఆశ్చర్యపోవడం మామూలే... నా మనసులో మాట నేను చెప్పకుండానే — తెలిసిపోతుందామెకు... ఎలా తెలుస్తుందీ? ఎంతకూ అంతుపట్టదు.

కాసేపటి తరువాత రోడ్డుమీద నడుస్తూ ఉన్నా అదే ఆలోచన...

అసలు నా మనసులోని ఆలోచన నాకన్నా ముందర ఆమెకు ఎలా తెలుస్తుంది? నిజమైన ప్రేమకు తార్కాణం ఒకరినొకరు పరిపూర్ణంగా తెలుసుకోవడమే అయితే మరి ఆమె ఆలోచనలు నాకెందుకు తెలియవు?... నా ప్రేమలో లోపముందా?

ఇది మొదటిసారికాదు. ప్రతిసారీ నే చెప్పాలనుకున్న విషయాన్ని ఆమె ముందే ఊహించేది. ఎన్నోసార్లు ఆమె గ్రహించేకన్నా ముందు నా మనసులో భావాన్ని ఆమెకు చెప్పాలని ప్రయత్నించి ఓడిపోయాను. అయినప్పటికీ ఆ ఓటమిలో ఆనందం వుంది. ఆ ఓటమిలో తృప్తి వుంది... ఆ ఓటమిలో ప్రపంచాన్ని జయించిన గర్వం వుంది.

వర్షపు చినుకులు మళ్లీ ప్రారంభమై అంతలో చిక్కనై నన్ను నిలువెల్లా తడుపసాగాయి... మా మొదటి కలయిక గుర్తొచ్చింది నాకు...

◇ ◆ ◇

కరీంనగర్ ఎస్‌ఆర్‌ఆర్ కాలేజీలో బిఎస్‌పి సెకండియర్ ప్రారంభంరోజులు.

అన్ని గ్రూపులవారికీ తెలుగు కంబైన్డ్ క్లాస్ కావడంతో బిఏ మరియు బిజడ్‌సి అమ్మాయిలకోసం మిగతా గ్రూపులవారంతా ఫుల్లుగా నిండిపోతారు.

తెలుగు పీరియడ్ నడుస్తోంది... శోభన

ం గదిలో వంటినిండా నగలతో వున్న సుగ్రాతిని చూచి జడుసుకుని పడుకుండిపోయిన భర్త నగలన్నీ తీసి అతి సాదాగా పొలంలో పనిచేసుకుంటున్న సుగ్రాతిని చూసి ఎలా మోహపరశుడవుతున్నదీ వివరిస్తున్నాడు లెక్చరర్.

'మే ఐ కమ్ ఇన్ సర్' కొత్త గొంతుక... మావిచిగురు మస్తుగా తిన్న కోయిల గొంతులోంచి మత్తుగా జారుతున్న పాటలాగా...

అందరి చూపులూ ద్వారంకేసి అతుక్కుపోయాయి.

అంతవరకూ యాంత్రికంగా పాఠం చెబుతున్న తెలుగు లెక్చరర్ మొహంలో పరవశం పరుగులు తీసింది.

'ఎస్ కమిన్...'

'నాపేరు యవనిక... ఆర్మ్యార్ కాలేజీ నుండి ఇక్కడ జాయినయ్యాను'

ఒక అద్భుతమైన సౌందర్యాన్ని చూసినప్పుడు కలిగే తన్మయత్వం అప్రయత్నంగానే మొహంలో ప్రదర్శితమౌతుంది.

క్షణకాలంపాటు ఆమె చూపులు నా హృదయాన్ని అలవోకగా స్పృశించాయి.

నా ప్రక్కనుండి వెళ్లినప్పుడు ఆమె చున్నీ నా మొహంపైన రంగురంగుల రంగుల్ని ముద్రించి వెళ్లిపోయింది.

ఎన్నడూ అనుభూతిలోకి రాని ఓ స్వప్నావస్థ ఆవరించింది నన్ను.


ఆ మర్నాటినుండి నాల్రోజులు సెలవులు... నాల్రోజులూ స్వప్నావస్థలోనే వుండిపోయాను.

ఆరోజు ఇంటిలో నాలుగో అన్నయ్య కూతురి నామకరణం.

ఇంటినిండా సందడి... హడావిడి... అల్లరి... అయినా చిక్కని ఒంటరితనం నన్నావరించింది. అంత సందడిలోనూ.. అంత ఒంటరితనాన్ని ఫీలయ్యానూ అంటే యవనిక నాలో రేపిన అలజడియొక్క తీవ్రత అర్థమైంది నాకు.

శీతల సమీరాలు మెల్లగా వీస్తుంటే

## మూగపాత్ర



"రాత్రి నాటకంలో సూరిబాబుచేత మూగపాత్ర చాలా బాగా నటింపజేశారండీ. కంగ్రాట్స్" అన్నాడు నరేంద్ర.

"కంగ్రాట్స్ చెప్పవలసింది నాకు కాదయ్యా అతని భార్య సరోజకి. ఆమె ముందువరుసలో కూర్చోబెట్టే అతనలా చక్కగా నటించగలిగాడు" చెప్పాడు దర్శకుడు దామోదరం.

—శ్రీకొండ (ఎర్రబోదు)

సంధ్యా మయూఖాల ఎరుపులో... తడుస్తూ పారాపెట్ వాల్ ని ఆనుకుని ఒంటరిగా నిలబడ్డాను... సూరీడు పడమటి కొండల చాటుకు జారుకుని... మసకచీకట్లు ముసురుకుని చిక్కనయ్యేంతవరకు...

"హర్ షెహ్ ఆంఛోపర్ తేరా ఆంచల్ లహరాయె
హర్ రాత్ యాదోంకీ బారాత్ లే ఆయె..."

ఏదో తెలీని... ఏదో అర్థంకాని స్థితి... నాకు తెలిసీ జీవితంలో మొదటిసారి... ఆ రాత్రంతా నిద్దురపోలేదు.

◇ ◆ ◇

కబీర్ దోహాలో చదివాననుకుంటా... చాతకపక్షిని నేలను తాకిన నీటిని త్రాగదుట... ఆకాశంలోంచి రాలిపడే స్వచ్ఛమైన నీటి బిందువుల్ని మధ్యలోనే పట్టుకుని త్రాగుతుందిట... దాని జీవితంలో చాలాభాగం నిరీక్షణలోనే గడిచిపోతుంది.

ఏదోరోజు కాలేజీకి వెళుతుంటే నా కాళ్లు తడబడ్డాయి... చూపులు విచలితమయ్యాయి. నన్ను నేను మొదటిసారి గమనించుకున్న రోజది.

యుగాల తరబడి ఈశ్వరుడికోసం తపస్సు చేస్తున్న ఋషిలా వెనుక బెంచీలో ఒక మూలన నిశ్శబ్దంగా కూచున్నాను.

ఆమె వచ్చింది... వెన్నెల వానలా... ప్రత్యూష పవనంలా...

రాగానే ఆమె చూపులు క్లాసంతా వెతికి నా దగ్గరే ఆగిపోయాయి.

మనసు ముంగిలిలో ఆమె చూపులు పేర్చిన రంగవల్లులు నన్ను ...శుణ్ణి చేశాయి.

ప్రేమ అంకురించడానికి గత పరిచయాలు అక్కర్లేదు. భావాలు కలవాల్సిన పనీలేదు... ప్రేమ అంకురించడం అంటే బాల్యావస్థనుండి చేసే తపస్సుకు దొరికే ఫలం... మనస్సు అంతరాంతరాల్లో నిగూఢంగా వుంటూ వచ్చే ఒక నిరీక్షణకు అంతమే ప్రేమ... తొలిచూపులోనే ప్రేమ కలుగుతుందంటాడు. షేక్స్పియర్... భౌతికంగా కలిసేది మొదటిసారే అయినా వారి ఆత్మలు అప్పటికే సంగమించి వుంటాయి.

ఎన్నిరోజులు ఎలాంటి స్థితిలో గడిపానో తెలీదు... 'సరిగ్గా భోంచేయడంలేదేంట్రా' అంటుంది అమ్మ... 'చిక్కిపోతున్నావు... ఏదో పరధ్యానంగా వుంటున్నావు... డాక్టర్ దగ్గరకు వెళదాము' అంటాడు నాన్న.

ఎవరైనా అంతే... కళ్లముందు కనిపించినదాన్నే వాస్తవమని అనుకుంటారుకాని... దానికి మూలాన్ని శోధించ ప్రయత్నించరు.

ఎంతో సరదాగా వుండే నాలో మార్పును చూసి ఫ్రెండ్సంతా ఆశ్చర్యపోయారు. ఈ మార్పు వారూహించనిది... వారేకాదు. నేను సైతం ఊహించనిది. ప్రేమలో పడినవాడికి, ప్రేమలో పడనివాడికి తేడా ఈజీగా తెలుస్తుంది.

నాలో జరుగుతున్న సంఘర్షణని భరించడం నావల్ల కాలేదు. ఆరోజు అసలు విషయం అడుగుదామనుకున్నాను... ఒకవేళ కాదంటేనో... నిరాసక్తంగా ఈ జీవితాన్ని కొనసాగించలేను... ఔనంటేనో... అంత ఆనందాన్ని తట్టుకోగలనా? ఈ సంఘర్షణలో నేను పిచ్చివాణ్ణి అయిపోతాననిపించింది.

అందుకే ఆరోజు ఖచ్చితంగా అడుగుదామను కున్నా... 'నువ్వంటే నాకిష్టం... నువ్వు లేకుండా వుండలేను' అని.

లంచ్ అవర్‌లో ఫిజిక్స్ లాబ్ ముందర లాన్‌లో ఒంటరిగా కూచుని వుంది యువనిక . వెళ్లడానికి సంకోచించాను... అయినా వెళ్లక తప్పదుకదా...

అరికాళ్లలోంచి చెమటలు చిమ్మి షూస్ లోపలి భాగమంతా తడిసిపోయింది... వెళ్లి భవాని ముందర నిలబడ్డాను.

'కూచో' అంది. నాతో ఆమె మాట్లాడి న మొదటి మాట అది. మంత్రముగ్ధునిలా కూచుండిపోయాను.

'నేనొక విషయం అడగాలనుకుంటున్నా ను'' అంది.

''ఊ...''

''నేనంటే నీకిష్టమేనా... నువ్వు లేకుం డా జీవించలేనని రూఢీ అయింది నాకు...''

ఆనందం, ఆశ్చర్యం ఒకేసారి నన్ను ముట్టేసి ఉక్కిరిబిక్కిరి చేశాయి.

నే చెప్పాలనుకున్న విషయం నాకన్నా ముందే ఆమెకు చేరిపోయింది. ఆమెకన్నా ముందే చెప్పాలనుకుని ఓడిపోయాను... మొదటిసారి... కాని ఆ ఓటమిలో ఎంత మాధుర్యం?

అంతటి తీవ్రస్థాయి ఆనందాన్ని ఇముడ్చుకోవడానికి చాలా రోజులే పట్టింది నాకు.

'ఏరా సరిగ్గా తినట్లేదు.... చిక్కిపోతు న్నావ్' అమ్మ మాటలు అలాగే వున్నాయ్ .

మనసుకూ శరీరానికీ ఏంటి బంధం? ఆనందంగా ఉన్నా విషాదంగా వున్నా ఈ ప్రపంచంలో ఏ విషయమూ పట్టించుకోవా లనిపించదు. దేనిమీదా ఆసక్తి వుండదు.

◇ ◆ ◇

హైదరాబాద్ పాతబస్తీలో మతకల్లోలాలు మరీ విజృంభించాయి.

ఈసారి మీడియావాళ్లు విషయాన్ని అంతగా దాచిపెట్టలేదు. పేపర్లలో వచ్చిన

## నారీ విజయం



మంత్రాల్ని పురుషులే ఎందుకు చదవాలి? స్త్రీలెం దుకు చదవకూడదని ఈ మధ్యన ఓ దుమారం లేచింది! ఆ మాటకొస్తే పశ్చిమబెంగాల్‌లో స్త్రీలు, ఆడపిల్లలు ముహూర్తాల సమయంలోనూ, ప్రారంభోత్సవాల సందర్భంగానూ... వేదాలనుం చి శ్లోకాలు చదువుతూ వుంటారు. అంతేకాదు — ఈ మధ్యన ప్రముఖ నటి అపర్ణాసేన్ తన కుమార్తె పెళ్లి [illegible] స్త్రీ పురోహితురాలితో చేయించింది! కన్యాదానం అపర్ణాసేనే చేసిందట! ఈ పురోహితురాలు [illegible] ప్రొఫెసర్ అట! చూస్తుంటే ఈ ట్రెండ్ దేశంలోని మిగిలిన ప్రాంతాలకు కూడా పాకేలా వుంది! శుభం!

— జూపిటర్

ఫోటోల్ని చూసి భయమేసింది... భోరున ఏడ్చేశాను.

ఆరోజు టీవీలో డ్రగ్స్ వాడకండి అని ఓ అడ్వర్‌టైజ్‌మెంట్ వచ్చింది. అది చూశాక అనిపించింది. భయంకరమైన మత్తును కలిగించే... మనిషిని రాక్షసునిగా తయారుచేసే మతంకన్నా డ్రగ్స్ ఏమంత చెడ్డవని... డ్రగ్స్ కలిగించే మత్తుకు బానిస కాకండి అనే బదులు మతం మత్తుకు బానిస కాకండి అని వుంటే బావుండేది.

'సర్వమూ కోల్పోయిన బాధితులకోసం విద్యార్థిసంఘం తరపున చందాలు వసూలుచేస్తే' అనిపించింది. మాద్వారా అయ్యే పని అదొక్కటే.

ఈ విషయం చెబుదామని యవనిక దగ్గరకు వెళ్లాను.

నే వెళ్లేసరికల్లా వాకిట్లో కూచుని ఆకాశంకేసి చూస్తూ వుంది.

"వచ్చావా... నీకోసమే చూస్తున్నాను. పేపర్లో ఫోటోలు చూశావా? రక్తం త్రాగి తమ దాహాన్ని తీర్చుకునే ఈ నరరూప రాక్షసుల మధ్యనుండి ఎక్కడికయినా పారిపోవాలనిపిస్తోంది."

"... ... ..."

"పాపం... ధనమూ, మానమూ అయినవాళ్ల ప్రాణమూ కోల్పోయిన వాళ్లను చూస్తే ఏడుపొస్తోంది. వీళ్లకోసం మన విద్యార్థిసంఘం తరపున ఊళ్లో డొనేషన్స్ అడుగుదాం... ఇంతకు మించి మనం చేయగలిగింది ఏముంది గనుక..."

మళ్లీ ఓడిపోయాను...

తీయని ఓటమి.

ఇది ఎన్నో ఓటమి?... తెలీదు... కాని ఇంకా ఎన్నోసార్లు ఇలా ఓడిపోతూనే వుండాలనిపిస్తోంది.

కానీ నాలో ఒక కోరిక అంతకంతకు పెరిగిపోసాగింది. అది జీవితంలో ఒకసారైనా యవనికపై గెలవాలి. ఆమె ఊహించని విషయాన్ని ఆమెకు తెలియజేయాలి. గెలుపు కోరుతున్నానుగానీ సాధ్యమవుతుందా?

ఆశించడం మనవంతుగానీ అది ఏ రూపంలో వస్తుందో ఊహించలేంకదా!

◇ ◆ ◇

గోదావరి ఒడ్డునకూచున్నామిరువురం.

వాతావరణం గంభీరంగా వుంది. నీలాకాశం కాస్త మరింత నల్లబారి భీతిగొలుపుతోంది. మృత్యువుని వర్షించే రాక్షసిలా వుంది ఆకాశం. ఈ వాతావరణం అంటే భయం. ఎందుకంటే ఈ వాతావరణమే మా తమ్ముని మరణవార్తను నాకు తెలిపింది.

ప్రక్కన యవనిక వుంది అన్న భావనే నన్ను ధైర్యంగా వుంచుతోంది. యవనిక సాంగత్యం నా వ్యక్తిత్వానికి, మనుగడకు రక్షణకవచం.

"సలీం..." గంభీరంగా వుంది.

'ఊ' అన్నాను భీతిల్లుతూనే...

"ఒక్కరికోసం పదిమంది చావడం మంచిదా?... ఆ పదిమంది బ్రతకడం కోసం ఒక్కరు సర్దుకుపోవడం మంచిదా?"

".... " ఏమీ మాట్లాడలేదు... నాలో భయం అంతకంతకూ పెరిగిపోతూనేవుంది.

"ఎల్లుండి నా పెళ్లి..."

గిరుక్కున వెనుదిరిగి వెళ్లబోయి ఆగింది.

"నాకో మాటిస్తావా?"

"... ... ..."

"నువ్వు క్షేమంగా వుండాలి... నాకు బాధకలిగించే ఏ పని చేయొద్దు"

చేతిలో చేయి వేశాను.

ఆమె వెళ్లిపోయింది. నీరెండలో పశ్చిమ కనుమలవైపుకు ఆమె చేస్తున్న పయనాన్ని అలాగే చూస్తూ వుండిపోయాను.

◇ ◆ ◇

రాత్రి 11 గంటలు.

బయట ప్రపంచమంతా వెన్నెల వానలో తడిసి వయ్యారాలు పోతోంది.

నా గదినిండా మాత్రం చీకటి.

మరికొద్ది సేపట్లో యవనిక పెళ్లి... సరిగ్గా 12.05కి.

చేతిలో నిద్రమాత్రల సీసా.

మొదటిసారిగా యవనికపైన గెలవబోతున్నాను.

ఆమెకు తెలుసు ఆమె చేతిలో చేయివేసి మాటిచ్చానూ అంటే ఇంక ఎప్పటికీ మాట తప్పనని... ఏ అఘాయిత్యమూ చేసుకోనని. అందుకే ఆమెపై జీవితంలో మొదటిసారి గెలవబోతున్నాను... ఫస్ట్ అండ్ లాస్ట్ విక్టరీ.

11.45

అమ్మ గుర్తుకొచ్చింది నాకు... కాస్త అన్నం తక్కువతిన్నా కళ్లనీళ్ల పెట్టుకునే అమ్మ... అమ్మ వెంటే బాల్యం గుర్తొచ్చింది ... బాల్యంతోపాటే ఆటలు, పాటలు, పంటపొలాలు, గోదావరినది, నాన్న, చెల్లాయి...

"టంగ్... టంగ్..."

పాతవాడ చర్చిలో గంటలు మ్రోగసాగాయి... 12 గంటలు.

మనోఫలకంపై యవనిక ప్రత్యక్షమైంది. అదీ పెళ్లికూతురి వేషంలో.

12.05

అన్నింటినీ ఒక మహాశూన్యంలోకి గిరాటేస్తూ స్లీపింగ్ పిల్స్ ఒక్కొక్కటీ నా కడుపులోకి జారిపోయాయి.

ఇంతలోనే పిలువని పేరంటంలా ఓ చావుమేళం లీలగా చెవుల్ని తాకింది నా స్థితికి నేపథ్య సంగీతంలా... కళ్లుమూతలు పడుతుంటే కిటికీ తెరిచాను.

వెన్నెల నది ఒళ్లోకి జారిపడింది.

బయట ఎవరిదో శవం ఊరేగింపుగా వెళ్లిపోతోంది.

బలవంతంగా కళ్లుతెరిచి చూశాను.

శరీరంలోని ప్రతి కణాన్ని వణికింపజేసే ఉలికిపాటు...

సుషుప్తావస్థలో అయినా గుర్తుపట్టగలనా ఆకారాన్ని.

అది యవనికది...

భోరున ఏడ్వాలనిపించింది... ఏడవడం కోసమైనా కాసేపు బ్రతకాలనిపించింది.

కానీ... జీవితంలోని చివరి ఓటమి మరీ చేదుగా వుందేమో... కళ్ల...ల్లో... నీటిచుక్క... [illegible] ...రా..దే... నా... క..ళ్లు... మూ..త..ప.. ...డ...

◇ ◆ ◇